రాగం :

తాళం :

రచన : వింజమూరి శివరామారావు

సంగీతం :

గానం : సురేఖామూర్తి

# 133. వచ్చెనోయి వసంతము

ప॥ వచ్చెనోయి వసంతము

విచ్చినది మల్లీలతాంతము ॥వచ్చెనోయి॥

కూసినది పుంస్కోకిలము

మనకోసమే - మనకోసమే

కాసినది చంద్రా తపము

మనకోసమే - మనకోసమే ॥వచ్చెనోయి॥

చ॥1 నవరసాల కిసాలములలో

నవకములు మనకోసమే

మలయమారుత వీచికలలో

చలువలవి మనకోసమే ॥వచ్చెనోయి॥

చ॥2 పూవు తావులు తేటిపాటలు

కేవలము మనకోసమే

జగతియంతయు చైత్రరథమై

సొగసుగనె మనకోసమే ॥వచ్చెనోయి॥